# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 18 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


## పాస్టర్లకు గుడ్ న్యూస్

### చెప్పిన కూటమి ప్రభుత్వం

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఈ పండుగను జరుపుకోనున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పాస్టర్లకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.పాస్టర్లకు గౌరవ వేతనం కింద నెలకు రూ. 5వేలు చొప్పున ఇవ్వాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5వేల చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024 మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ 7 నెలల కాలానికి గాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ.35,000 చొప్పున లబ్ది చేకూరనుంది. సీఎం చంద్రబాబు తీసుకున్న తాజా నిర్ణయంతో పాస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# భూములు ప్రైవేట్ పరం చేయము

ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతెలిసిందే. ఈ వివాదంలో రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.అయితే ఈ విషయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. తెలంగాణ భవన్లో మీడియా సంవేశం



నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్.. కంచ గచ్చిబౌలి భూములను ప్రైవేటు పరం చేస్తామన్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ప్రైవేట్ వ్యక్తి పరం కాబోతున్న భూములను తాము ప్రభుత్వానికి చెందేలా చేశామని తెలిపారు. విపక్షాలు అనవసర రాద్ధాంతం మానేయాలని హితవు పలికారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూములను విక్రయించారని అన్నారు.ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను కేటీఆర్ తన అనుచరులకు కేవలం రూ.30 లక్షలకే కట్టబెట్టరాని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో దొంగే దొంగా దొంగా అన్నట్టు బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించడం విచిత్రంగా ఉందన్నారు.

## గ్రూపు-1 నియామకాలకు బ్రేక్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో గ్రూపు-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశాలు చేసింది.అయితే.. అప్పటివరకు ఎంపిక అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు.. గతకొన్ని రోజులుగా గ్రూపు-1పై రాజకీయ రచ్చ నడుస్తోంది.గ్రూప్-1 పరీక్షపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. గ్రూపు-1 నియామకాల్లో కోట్ల రూపాయల స్కామ్ జరిగిందన్నారు. పరీక్ష రాయని 10 మందికి ఫలితాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పరీక్షను వెంటనే రద్దు చేసి సీబీఐ విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేశారు.




# తెలంగాణలో మరో భారీ పెట్టుబడి..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జపాన్‌లో ఘన స్వాగతం లభించింది.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జపాన్‌లో ఘన స్వాగతం లభించింది.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి జపాన్‌లో ఘన స్వాగతం లభించింది.మరోవైపు.. జపాన్ వెళ్లింది మొదలు పలు సంస్థలతో రేవంత్ రెడ్డి భేటీ అవుతూ బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది.టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలున్నాయి.



## దేశంలోనే రోల్‌మోడల్‌గా ‘భూ భారతి’ చట్టం

ప్రజా గొంతుక డెస్క్ రైతుకు అండగా ఉండేందుకు భూభారతి చట్టం తీసుకువచ్చామని, భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని భూభారతి ఉద్దేశమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారుపేదవాడికి అండగా ఉండేలా ఈ చట్టం తీసుకువచ్చామని అన్నారు. భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని పేర్కొన్నారు.




## హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీల పెంపు


ప్రజా గొంతుక డెస్క్ మెట్రో రైలు ఛార్జీల పెంపు ఖాయమైంది. హైదరాబాద్ మెట్రోను నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ సంస్థ ఛార్జీల పెంపు ప్రతిపాదనలకు



అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ధరలు ఏడేళ్ల క్రితం నిర్ణయించినవి అని, ప్రయాణికుల డిమాండ్‌కు తగ్గట్టుగా కొత్త కోచ్‌లు కొనుగోలు చేసేందుకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు సదరు సంస్థ తెలిపింది. తమను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతోంది.

# బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా చిన్నలింబాద్రి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక,సామాజిక సేవకులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ బుధవారం నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నలింబాద్రిగౌడ్ మాట్లాడుతూ..... నాపై నమ్మకం ఉంచి నాకు జగిత్యాల జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక విప్లవం మొదలైందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపే దిశగా భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తానని తెలిపారు. రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల నమోదు పెంచండి

మండల విద్యాశాఖ అధికారి.. వై ప్రభాకర్.
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం మాటూరు ఉన్నత పాఠశాల లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి ఆధ్వర్యంలో పాఠశాల సముదాయ సమావేశం" ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవ మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ హాజరై వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటి నుండే బడిబాట నిర్వహించి , పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని...ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలి అని, బోధనాభ్యసన సామాగ్రి తో బోధన సులువు అవుతుంది అని చెప్పారు.ఈ సమావేశంలో ....కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి గారి చొరవతో, కాంప్లెక్స్ నిధులు నుండి రూ 22,500%ళి%ట ప్రతి పాఠశాల కు రూ 2500ఊ%రి%విలువ గల "బోధనాభ్యసన సామాగ్రి" ని కొనుగోలు చేసి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతులు మీదుగా కాంప్లెక్స్ పరిధిలో ని తొమ్మిది పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలో ని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగింపు

బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వేద పండితులను, గ్రామ పెద్దలను ఘనంగా సన్మానిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దంపతులు. ఏక్లాస్ ఖాన్ పేటలో స్వామివారి రథోత్సవానికి హాజరైన భక్తజనం
కేశంపేట మండలం, ఏక్లాస్ ఖాన్ పేట, ఏప్రిల్ 16:ప్రజా గొంతుక



గ్రామ దేవతగా భావించబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు ఏక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. మహాగణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవాలు %-% స్వామివారి ఊరేగింపు, రథోత్సవం, చక్రతీర్థంతో ఘనంగా ముగిశాయి. ఈ ఐదు రోజులపాటు గ్రామం ఆధ్యాత్మికతతో నిండి, వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గ్రామం అంతటా పండుగ శోభ నెలకొంది. ఈ సందర్భంగా, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వేద పండితులను, దేవాలయ అర్చకులను, గ్రామ పెద్దలను, యువతను బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దంపతులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ %-'ఇలాంటి బ్రహ్మోత్సవాలు గ్రామాల్లో భక్తి భావనను పెంపొందించడమే కాక, మన సంప్రదాయాలను సమర్థవంతంగా భవిష్యత్ తరాలకు అందించే అవకాశంగా నిలుస్తాయి. ప్రతీ యేటా స్వామివారి సేవలో ఈ విధంగానే పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. స్వామివారి ఆశీస్సులతో అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా భక్తులు, సమీప గ్రామాల ప్రజలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా భక్తి కార్యక్రమాలను ముందుకు నడిపారు. బ్రహ్మోత్సవాల ఘనత పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజా గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలంలోని మార్కెట్, నూకపల్లి ,రామన్న పేట గ్రామలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా ఈసారి సాగుకు సకాలంలో నీరు అందించి అదిక దిగుబడి కి రావడానికి కృషి చేశామన్నారు. గతంలో నీరు అడుగుతే ధర్నాలు రాస్తారోకోలు చేసే తప్ప నీరు వచ్చే పరిస్థితి లేకుండే కానీ మా ప్రభుత్వం జనవరి మాసంలో నీళ్లు ఇచ్చి చివరి మడి వరకు రైతును కాపాడుకున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 90% వరకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వరిధాన్య కేంద్రాలను ఎత్తివేస్తామని వరిస్తే ఉరే అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో మల్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి-శ్రీనివాస్ గౌడ్,తహసిల్దార్ మునీందర్,ఎంపీడీఓ స్వాతి, ముత్యంపేట కార్యదర్శి స్వప్న,మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, ముత్యాల రాం లింగారెడ్డి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి ,మల్యాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, నల్లపు మల్లేశం, కంచర్ల లక్ష్మణ చారి,తాళ్ల హరినాథ్, నక్క అనిల్, కోరేపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ అన్నారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన మధిర మండల పరిధిలోని లబ్ధిదారులకు 6 లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మధిర, మల్లారం, రొంపి మల్ల, దెందుకూరు, సిరిపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.లబ్ధిదారులు వైద్య సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ నాయకులు ఆదూరి శీను, బోడెపుడి గోపి, కోట డేవిడ్, సంపసాల రామకృష్ణ, మోదుగు బాబు, యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్ ఆవుల కిరణ్ ఆవుల శీను పగిడిపల్లి డేవిడ్ దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు.

# సీఎంసహాయనిధిచెక్కు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 17:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన చెల్లి శ్రీకాంత్ కి అక్షరాల 55,000 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కకు కృషి చేసినటువంటి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెల్లి వెంకటేష్, ఆకుల నరేష్, టేకులపల్లి వెంకట్ రెడ్డి, చెల్లి లక్ష్మణ్, చెల్లి నవీన్, కాలకంటి నాగరాజు, బ్యాగరి నవీన్, సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా నవీన్ గుప్త.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 17:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,నవాబుపేట గ్రామంలో 5 బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా .1) నవపేట్ గ్రామానికి చెందిన దుగ్గూరు సత్యనారాయణ యాక్సిడెంట్లో కాలు తీసివేయడంతో,

2).రఘుజి ప్రశాంత్ కంపెనీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి చనిపోవడంతో,

3)మాజీ గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు మేకల పోచయ్య చనిపోవడంతో అతని కుటుంబాన్నికి

4) ఇమ్రాన్ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి కింద పడటంతో అతని కాలు విరగడం జరిగింది. 5)నరాల సహదేవ్ గుండెపోటుతో మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాన్, వారల గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు ఇసుగారి అరుణ్, మైనార్టీ నాయకులు షేక్ అలీ, కళ్యాణ్, జహంగీర్, ప్రేమ్ కుమార్, షాదుల్, షబ్బీర్, మహమ్మద్, దుర్గేష్, అజ్జు, నవీన్ చారి, ప్రశాంత్, లోకేష్, నితిన్, కొమ్ము బాబు, శ్రీను, రాజేష్, అఖిల్, నవాజ్, కరీం, కాజా పాషా, శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి.

# భీమనపల్లీ,గ్రామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన చెర్మన్ కమిటీ మెంబెర్స్ ఎన్నిక.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలం భీమనపల్లి గ్రామములో వున్నా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన చెర్మన్, కమిటీ మెంబెర్స్ గురువారం నాడు ఆంజనేయ స్వామి నూతనకమిటీ ఎన్నుకోవడం జరిగింది .ఈ ఎన్నిక కు దేవాదాయ శాఖ అధికారులు సుమతి హాజరై పూజ కార్యక్రమం చేసి అనంతరం నూతన చెర్మన్ మునగాల అంతి రెడ్డి, కమిటీ మెంబెర్స్ వనమాల జైరాములు, చిలువేరు శంకర్, జిల్లా శంకర్, వస్పరి రాములమ్మ గార్ల తో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమకు హాజరు అయినవారు గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ మేకల ప్రేమ్ కుమార్,మునగాల జగన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య యాదవ్ మల్గిరెడ్డి గోపాల్ రెడ్డి,మల్గిరెడ్డి వెంకట్ రెడ్డి,కర్నాటి సత్తయ్య గౌడ్, కొండూరు శేఖర్ గుప్తా,జిల్లా కృష్ణయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొడ్డేటి నర్సింహా,అంబళ్ల రవి గౌడ్ మునగాల సత్యనారాయణ, చిలువేరు నరేష్, జిల్లా కిషోర్ జిల్లా సురేష్,బొడ్డుపెల్లి నర్సింహా తదితరులు పాలుగోన్నారు..

# ప్రధానమంత్రి నేషనల్ ఎప్రెంటిస్. జాబ్ మేళా.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక):




అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల, నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ జాబ్ మేళా 21-04-2025 నాడునిర్వహించడం జరుగుతుంది ఇట్టి అప్రెంటిషిప్ మేళా కు హైద్రాబాద్ నుండి వివిధ కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది. ఐ. టి. ఐ పాసైన అభ్యర్థులు బాలుర మరియు బాలికలు వినియో గించుకోవలసినది గా ప్రభుత్వ ఐ. టి. ఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు. అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని తేదీ 21-04-2025 నాడుఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల్ నందు హాజరు కాగలరని ప్రిన్సిపల్ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అప్రెంటి షిప్ మేళాకు సంబందించిన మరిన్ని వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు,

1. 91105239252. 8341441763.3. ప్రభుత్వ ఐటిఐ గద్వాల ప్రిన్సిపల్ ఎస్ వి సత్యనారాయణ.

# సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం

బిసిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన... బిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17( ప్రజా గొంతుక):



సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మరియు మల్దకల్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు 15,03,100/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సరితమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు.ధరూర్ మండలం అల్వాలపాడు రాముడు 1,10,000/-మాణిక్యమ్మ12,500/-ఖమ్మంపాడు బోయరాముడు 56,100/- నవీన్ కుమార్ 26,400/- కురువ హన్మంతు 48,000/- జగన్ 25,000/- బోయ మాధవి 39,000/- పరశురాముడు 11000/- చిన్న ఆంజనేయులు 36,900/- రాజు 45,000/-రాధమ్మ 35000/-భద్రన్న 36,600/- మంజుల 26,000/- మేకల నరసింహులు 22,800/- మాల వెంకటేష్ 20,000/- చిన్న తిమ్మప్ప 17,500/- కురవ నర్సింలు 24,000/- మల్దకల్ మండలం కురవ పద్మ 1,20,000/- కుమ్మరి వెంకటేష్ 60,000/- కురువ శ్రీనివాసులు 60,000/- నాగేంద్రమ్మ 19,500/- గిర్క చిన్న సవారన్న 1,60,000/- గోవిందమ్మ 30,000/- మాణిక్యమ్మ 12,500/-అల్వాల సూర్యప్రకాశ్ రెడ్డి 20,000/- దాదేపోగు నాగన్న 22,500/- తెలుగు శంకరమ్మ 30,000/- అశ్విని 80,000/- కురువ మహేందర్ 60,000/- కురువ గోపమ్మ 60,000/- అయోబోదే నాగరాజు 40,000/- విజయ్ కుమార్ 28,500/- కురవ రామదాసు 48,000/- అగ్గి శాంతన్న 30,300/- జశ్వంత్ 30,000/- చెక్కులను సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు... గద్వాల నియోజకవర్గం ధరూర్, మల్దకల్ మండలాలలోని గ్రామాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, గోనుపాడుశ్రీనివాస్గౌడ్,చింతరేవులసురేష్,సద్దనోముపల్లి గోపాల్, పాతపాలెం ఆనంద్ గౌడ్,అంగడి ఆంజనేయులు, పోస్ట్ వెంకట్రాములు,మాజీ సర్పంచ్ పార్వతమ్మ,డిటిడిసి నర్సింహులు, టిఎన్ఆర్ జగదీష్, గోపాల్, గుడ్డెందొడ్డి నర్సింహులు,ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప,భగవంతు, అయ్యప్ప,గార్లపాడు మల్లేష్,సిక్కిల మల్దకల్,ఆంజనేయులు,లక్ష్మణ,జంగిలప్ప, రంగస్వామి గౌడ్, తుపత్రాల వెంకట్రాములులు తదితరులు ఉన్నారు.

# దొంతిలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఏప్రిల్ 17 :





మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుద్ధుల బిక్షపతి వాళ్ళ నాన్న చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆ విషయం తెలుసుకొన్ని ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.2. బుద్ధుల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు ఆ విషయం తెలుసుకొన్ని ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కోదాస్ సత్యనారాయణ,మగ్దుంపూర్ తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్,మల్లుపల్లి తాజా మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్,ఎండీ లాయక్,పిట్ల సత్యనారాయణ,కుమ్మరి కృష్ణ, గంగం నరేందర్,వంజరి,రాహుల్ చాకలి దశరథ, మేస్త్రి వెంకటేష్, కంచుగారి శ్యామ్,కోదాస్ నర్సింలు, పిట్ల నవీన్ కత్తి గిరిబాబు, షేక్ సాబీర్, కుమార్, పాలాట సురేష్, మంగలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ హీమో ఫీలియా దినం

వినాయక్ నగర్ యు.పి.హెచ్.సి ఏఎన్ఎం వి.మంగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ బ్యూరో :-



ఏప్రిల్ 17 ప్రపంచ హిమోఫిలియా దినం సందర్భంగా నేరేడ్ మెట్ యు.పి.హెచ్.సి,వినాయక్ నగర్ సబ్ సెంటర్ వాజ్పేయి నగర్ లో ఏఎన్ఎం వి.మంగ ఆధ్వర్యంలో హిమోఫిలియాను అరికట్టాలి, రక్తహీనతను అరికట్టాలని ఆమె వాజ్పేయి నగర్ లో ఆశ వర్కర్లతో కలిసి మహిళలకు, హీమో ఫెలియా గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిమోఫిలియా అనేది వంశపారంపర్య జన్యు పరిస్థితి, ఇది రక్తం గడ్డ కట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది అని, గాయమైనప్పుడు హిమోఫిలియా లేని వారితో పోలిస్తే హీమో ఫెలియా ఉన్న వ్యక్తులు ఎక్కువగా రక్తస్రావానికి గురి అవుతారని ఆమె తెలిపారు.ప్రపంచ హేమోఫిర్యా దినోత్సవం 1989లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోపిలియా ప్రారంభించింది అని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా స్థాపకుడు ఫ్రాంక్ స్నాబ్డేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 17న దీన్ని జరుపుకోవడానికి ఎంపిక చేయబడిందని ఆమె గుర్తు చేశారు.ఇది 10వ శతాబ్దంలో హిమోఫిలియా కనుగొనబడింది అని ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరిచి ప్రారంభించారు.ముఖ్యంగా మగవారిలో రక్తస్రావం కారణంగా చిన్న గాయాలు తర్వాత మరణానికి కారణం అయ్యారని,అప్పట్లో ఈ వ్యాధి అబుల్కాసిస్ అని పిలిచే వారు అని, కానీ పరిమిత సాంకేతిక పరిజ్ఞానం కారణంగా అది నయం కాలేదు అని అన్నారు.ఈ వ్యాధి ముఖ్యంగా ఐరోపా రాజ్య కుటుంబాలలో సాధారణంగా, ఆస్పిరిన్ చికిత్స పొందింది, ఇది రక్తము మరింత పల్చబడి , పరిస్థితి మరింత దిగజారింది. 1803లో ఫిలాడెల్ఫియా కు చెందిన డాక్టర్ జాన్ కాన్రాడ్ ఒట్టో " బ్లీడర్స్" అని పిలువబడే వ్యక్తులను అధ్యయనం చేయడం ప్రారంభించారు. అని ఇది వారి తల్లుల ద్వారా మగవారికి సంక్రమించే వంశపారంపర్య అనారోగ్యమని చెప్పారు.1937లో హీమోపిలియా జన్యుపరమైన రుగ్మత రెండు రకాలుగా విభజించబడింది %ూ% అండ్ బి అని, కానీ అప్పటివరకు సరైన చికిత్స కనపడలేదు. అప్పుడు డబ్ల్యూ ఎఫ్ హెచ్ పుట్టినరోజుల వ్యవస్థాపకుడు సందర్భంగా హేమో-ఫీలియా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏప్రిల్ 17 ను ఎంచుకున్నారు. హీమో పీలియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు రక్తంలో ప్రోటీన్ ఉండదు అని, దీనిని గడ్డకట్టే కారకం అని కూడా అంటారు అని చెప్పారు. ఈ ప్రోటీన్ ప్లేట్ లెట్స్ తో కలిసి గాయపడిన ప్రదేశంలో రక్తస్రావం అవ్వడానికి పనిచేస్తుందని, అంటే గాయం తరువాత ఒక వ్యక్తికి ఎక్కువ కాలం రక్తస్రావం అవుతుంది.వారు అంతర్గత రక్తస్రావానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, రక్తస్రావం ఎక్కువగా ఉంటే అది ప్రాణాంతకం కావచ్చు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జ్యోతి, ఝాన్సీ, స్వరూప, సరిత,యాగలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి పారదర్శకంగా భూభారతి

ప్రజా గొంతుక ఏప్రిల్ 17 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





పదేళ్ల విధ్వంసానికి వందేళ్ల పరిష్కారంభూ భారతిభూ భారతి తెలంగాణ తల్లికి.ప్రజా ప్రభుత్వ హారతి.నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నాం. నేనావత్ బాలు నాయక్ కొండమల్లేపల్లిమండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి చట్టం పైన మండల స్థాయి రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ . సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆత్మగౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భూమితో పెన వేసుకున్నటువంటి ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తూ గత పాలకులు తీసుకువచ్చినదే ధరణి చట్టం. ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన ధరణి ని తీసేసి ఆ స్థానంలో భూ భారతి చట్టం2025 ను తీసుకువచ్చాం. భూ భారతి చట్టం2025ను ఎవరికి ఎటువంటి భూ ఇబ్బందులు రాకుండా తయారు చేశాం.రాష్ట్రంలో ఉన్న పేద వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలని 13,525 కోట్ల రూపాయలతో 3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం అని అన్నారు.సామాజిక న్యాయం, సమాన అభివృద్ధితో తెలంగాణ ఉజ్వలంగా వెలుగుతుంది అని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పేదల మొఖాలలో వెలుగులు వెల్లివిరుస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఏ ఎస్ పి మౌనిక , రెవెన్యూ జె సి శ్రీనివాస్, ఆర్ డి ఓ రమణా రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, అగ్రికల్చర్ ఏ డి శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ ఏ ఓ జానకిరాం, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపిడిఓ బాల్ రాజు రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ విజేందర్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైసర్ ఖాన్,బంజారా సంఘం నాయకులు లాలు నాయక్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాసు హనుమంతు నాయుడు రాకతో దద్దరిల్లిన బోయలగుడ్డెం

పాతికేళ్ల బిఆర్ఎస్ పార్టీ పేరంటానికి పెద్ద ఎత్తున తరలిరావాలి,





చలో వరంగల్ సభపై కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ ,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి గులాబీ దండు భారీ సంఖ్యలో కదం తొక్కాలని బాసు శ్యామల హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు.గురువారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బోయలగుడ్డెంగ్రామంలో చలో వరంగల్ సభపై కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అంతకముందు బాసు హనుమంతు నాయుడును బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వాల్మీకి నాగరాజు గ్రామస్తులతో కలిసి,బాణసంచా కాల్చి ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం గట్టుమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరంగల్ సభకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు అన్నారు.వరంగల్ సభకు బయలుదేరే ముందు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించుకొని బస్సుల్లో బయలుదేరాలని సూచించారు. ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అమలు కాని హామీలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని వారన్నారు.ఒక ప్రాంతీయ పార్టీ పాతికేళ్లుగా క్రియాశీలకంగా ప్రజల కోసం అంకితమై పని చేయడం చాలా అరుదు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ తర్వాత అంతటి ఘనత బీఆర్ఎస్ కే దక్కిందన్నారు. అందుకే బీఆర్ఎస్ పాతికేళ్ల సంబురం పండుగలా నిర్వహి స్తున్నామని తెలిపారు.ఈ సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,మోనేష్,అంగడి బస్వరాజు, డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు,జై సింహ రెడ్డి,ఎస్.రాము నాయుడు,బాసు గోపాల్,రాజు నాయుడు,శ్రీ రాములు,తిరుమలేష్,రాయపురం వీరేష్,వాల్మీకి నాగరాజు,ఎండి.మాజ్,తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య,నరసింహులు,బి.కే.వీరేష్,లింగన్న, శేఖర్ గౌడ్,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు...

ఎమ్మెల్యే సహకారంతో వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం అన్నారు.మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రం నుండి గద్వాల వెళ్లే రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా ఇటీవల జరిగిన వరుస ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతల నుంచి వాహనదారులకు తాత్కాలిక మోక్షం కల్పించారు. ధరూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చొరవతో గుంతల పూడిక పనులు శరవేగంగా జరిగాయి. గుంతల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు తాత్కాలిక మరమ్మత్తు లతో కాస్త ఉపశమనం పొందారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన శ్రీనివాస్ రెడ్డి చేయూతపై వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు రోడ్డును పూర్తిస్థాయిలో ప్యాచ్ వర్క్ చేసేందుకు ఆర్.బి అధికారులతో మాట్లాడి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తమవంతు కృషి చేస్తామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా గొంతుక
శుక్రవారం 18 ఏప్రిల్ 2025

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**ప్రజా గొంతుక ఏప్రిల్ 17 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు**
**దేవరకొండ జిల్లా నల్గొండ**








పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం మన ప్రజా ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల కోసం అందరికీ సన్నబియ్యం పథకం.. కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మండలంలోని కొండభీమన పల్లి రైతు వేదికలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన భూ భారతి చట్టం పైన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని అన్నారు.సన్న బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే.అంతేకాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యం దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగేదని వెల్లడించారు. నేపథ్యంలోనే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, రెండు పంటలకు ఏడాదికి రూ. 12,000 రైతు భరోసా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు, ఏ ఎస్ పి మౌనిక , రెవెన్యూ శాఖ జేసీ ,ఆర్డీవో రమణా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, అగ్రికల్చర్ ఏడి శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ ఏవో ,తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడిఓ డానియల్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ నారాయణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు మండల కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి



వేలేరు మండల కేంద్రం లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు రైతులకు ఉచిత కరెంట్ రుణ మాఫీ రైతు భరోసా 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని 6 కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు తేమ 17శాతం ఉండాలని బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ చేర్మెన్ మార్నేని రవీందర్ రావు పిఎసిఎస్ చేర్మెన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ లు వ్యవసాయ శాఖ అధికారులు మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు అంటరాని పనులు వదిలేయాలి...

మాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17( ప్రజా గొంతుక):



దళితులు గ్రామాలలో శవాలకు డప్పులు కొట్టడం శవాలకు గుంతలు తీయడం, చెప్పులు కుట్టడం చెత్తా చెదారం ఊడ్చడం , మురుగు కాలువలు ఎత్తి వేయడం ఈ పనులు మనల్ని ఇంకా అంటరాని వారిగా చేస్తాయి, వివక్షకు గురవుతాం కాబట్టి దళితులు ఎవరు ఈ పనులు చేయకూడదనీ వదిలేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు . కావున జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలలో దళితులు ఎవరు పై తెలిపిన పనులు చేయకూడదని వదిలేయాలని, గౌరవప్రదమైన పనులు ఎన్నో ఉన్నాయని అవి చేసుకోవాలని ఆత్మగౌరవంతో బ్రతకాలని ఇవి మన వృత్తి కాదని, దళితుల వృత్తి ఈ దేశాన్ని పరిపాలించిన మహారాజుల వృత్తనీ దళితుల చరిత్ర మనం తెలుసుకో వాలని అన్నారు,, మాల మాదిగ జాతులను తప్పుదారి పట్టించే నాయకులను నమ్మవద్దని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ చెప్పిన, చూపిన దారిలోనే మనం వెళ్లాలని అప్పుడే అభివృద్ధి చెందుతుందని మీ మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గద్వాల్ జిల్లా అధ్యక్షుడు అన్నారు.

# శివాలయ శుభ్రతలో బీజేపీ చొరవ "గావ్ చలో బస్తీ చలో"లో భాగంగా సేవా కార్యక్రమం

శివాలయం వద్ద శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు
.ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటున్న బీజేపీ షాద్నగఇంచార్జ్ అందే బాబయ్య
శివాలయం ప్రాంగణంలో శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు

కొందుర్గ్, ఏప్రిల్ 17:ప్రజా గొంతుక న్యూస్

బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న "గావ్ చలో %-% బస్తీ చలో" కార్యక్రమం కింద కొందుర్గ్ మండల కేంద్రంలో శివాలయ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి బీజేపీ షాద్నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య స్వయంగా నేతృత్వం వహించారు.శివాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచేందుకు కార్యకర్తలు కలిసి గుడిని ఊడ్చి, నీళ్లు పోసి శుద్ధి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో శివుణ్ణి ఆరాధించారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ %-%"సేవా ధర్మమే బీజేపీ ధ్యేయం. దేవస్థానాలను శుభ్రంగా ఉంచడమే కాదు, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని ప్రజల్లో నాటే ప్రయత్నమే ఈ కార్యక్రమం లక్ష్యం," అన్నారు.అలాగే, బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ %-%"ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి. సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేస్తాయి. సేవే మాతోని తత్వంగా బీజేపీ ముందుకు సాగుతోంది," అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఈసరి సత్యం, బోయ శంకర్, కొమరబండ శ్రీశైలం, బోయ కురుమయ్య, యాదగిరి, అర్జున్ మంగలి యాదయ్య, కందికమ్ముల లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, పార్టీ కార్యకర్తల నిబద్ధతను ప్రశంసించారు. "శుభ్రతతో పాటు సాంస్కృతిక పునరుత్థానం కోసం బీజేపీ నాయకత్వం నడుం బిగించిందన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది," అని వారు అభిప్రాయపడ్డారు.





# పర్యవేక్షణ లోపం లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ) పనితీరుపై శాసనసభ కమిటీ హాల్లో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశానికి కమిటీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సమీక్షలో జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీకాంతారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు, టీఎస్ఎండీసీ సెక్రటరీ ఎన్. శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్, రాష్ట్ర ఆడిట్ జనరల్ మాధవి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ %-% రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యవేక్షణ లోపాలతో గతంలో ఇసుక, మైనింగ్ అక్రమ తవ్వకాలు జరిగాయని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దళారీ వ్యవస్థను తొలగించేందుకు కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి ఆదేశాలతో సామాన్య ప్రజలకు ఇసుకను నేరుగా అందించే విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదలకు ఉచితంగా ఇసుక అందించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని, ఖనిజాభివృద్ధి సంస్థ ఈ దిశగా కృషి చేయాలని సూచించారు.

# హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా..చౌటుప్పల మండలం పీపల్ పహాడ్ గ్రామంలో మీరైడ్ యు.ఎస్.ఎ %ఞ% ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష మరియు కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. నిపుణులు చేత తయారు చేయించి 80 కళ్ళజోళ్ళు లబ్ధిదారులకు అందించటం జరిగినది. హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ తురక .షద్రక్ /(టీఎస్ మరియు ఏపి) మాట్లాడుతూ హెల్పేజ్ ఇండియా ( జీవనోపాధి ప్రాజెక్టు) వృద్ధుల సంఘాలకు కోసం పనిచేస్తుందని తెలియ జేసినారు. ఈ కార్యక్రమములు వీరి ఆధ్వర్యంలో అన్నియు మిస్టర్ మిర్నాల్ శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రోగ్రామ్స్, మిస్టర్ స్టాలిన్ సౌత్ ఇండియా హెల్త్ కోఆర్డినేటర్, యేతేంద్ర యాదవ్ హెల్పేజ్ ఇండియా స్టేట్ ఎడ్ ఆంధ్ర ప్రదేశ్ %ఞ% తెలంగాణ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గ్రామ సమాఖ్య అధ్యక్షులు సిరిక మంగమ్మ వాలంటీర్స్ నల్లంకి మాధవి, కుడికాల సరిత, ఉదరి సంధ్య హెల్పర్స్ కురికాలు శ్రీను ఎర్ర దానయ్య గీత పాల్గొన్నారు. గ్రామంలోని వృద్ధులు వృద్ధులు డాక్టర్లకు, వైద్య సేవలు మరియు కళ్ళజోళ్ళు వన్నీ అందజేసినందుకు. మీరైడ్ యుఎస్ఎ %ఞ% ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ హెల్పేజ్ ఇండియా కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన...


భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్ అన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డ్ లోని భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని,భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధన లున్నాయని తెలిపారు. గతంలో ధరణిలో మన జిల్లా టాప్ 10 స్థానంలో ఉందాని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందనిపేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సుభాన్ గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# చర్ల బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మండల కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ఆదివారం సంతకు వచ్చే పేద ప్రజలకు నీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని పార్టీ నాయకుల సహకారం తో సుమారు 25 వేల రూపాయలు ఖర్చు తో స్టీల్ ఫ్రిజ్ ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం చర్ల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని చర్ల మండలం లోని ప్రతీ గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలని అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు. మాజీ ఎంపీపీ కోదండరామయ్య పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు. మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్. పోలిన రామచంద్రరావు సీతాపతి రాజు దినసరపుభాస్కర్రెడ్డి. సూర్యనారాయణ రాజు. గొర్ల రాజబాబు. పంజా రాజు. తడికల బుల్లేబ్బాయి. కోరంనాగేంద్ర. పొడియంమురళి. కారం. కన్నారావు. రాట్నాలశ్రీరామ్మూర్తి. తెల్లంలక్ష్మీనారాయణ. అంబోజి సతీష్. సంతపూరి సతీష్. గాదంశెట్టి కిషోర్. పాగా రాంప్రసాద్. వేల్పుల సమ్మయ్య. కుక్కడపు సాయి. ఆర్ఎంపి రాజు. ఎడ్ల రామదాసు. మేడినరసింహారావు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక):




రాష్ట్రంలో భూ సమస్యలకు భూభారతి పోర్టల్ ఒక శాశ్వత పరిష్కార మార్గమని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్లలో గురువారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, భూమి సంస్థ అధికారి సునీల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రెవెన్యూ శాఖలో అనేక చిక్కులు ఏర్పడ్డాయి. పేద ప్రజల భూములు తప్పుడు పద్ధతుల్లో పోగొట్టుకోవడం, సమస్యల పరిష్కారానికి సమయస్ఫూర్తిగా స్పందించకపోవడం వంటివి చోటు చేసుకున్నాయి. ప్రజల ఫిర్యాదులను నేను స్వయంగా కలెక్టర్ గారికి చేరుస్తున్నాను. అయినప్పటికీ సమస్యలు పాతుకుపోతున్నాయి," అని విమర్శించారు. "ప్రజా ప్రతినిధులమైన మేము సైతం భూ సమస్యల్ని ఎదుర్కొంటున్న పరిస్థితిలో, సామాన్యుల సమస్యలు పరిష్కారం కావాలంటే భూభారతి కీలక పాత్ర పోషించాలి. అందుకే నేను కూడా నా భూ సమస్యపై భూభారతిలో దరఖాస్తు చేస్తాను," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే పథకానికి ప్రజల్లో విశ్వాసం ఏర్పడిందని, ప్రతి గ్రామంలో అధికారులతో కలిసి భూభారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజలు తమ భూముల వివరాలు తెలుసుకోవడం, పటాలు పొందడం, సమస్యలు లేని రిజిస్ట్రేషన్లు జరగడం ద్వారా భూభారతి ద్వారా ప్రజలకు లాభం చేకూరుతుందన్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వ్యక్తుల పైప్రత్యేకనిఘాఏర్పాటుచేయాలి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవునేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. క్రికెట్ బెట్టింగులు,ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్. సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం సరఫరా చేసే పోషక పదార్థాలు గర్భిణీ స్త్రీల. కు చిన్నారులకు ఎంతో ఉపయోగం

మాదారం శ్రీ అంగన్వాడి అక్షరాభ్యాస కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





తాండూర్ మండలం మాదారం టౌన్ షిప్ లో గురువారం అంగన్వాడీ శ్రీ సెంటర్లో పోషణ పక్షం కి సంబంధించిన అవగాహన కార్యక్రమం అంగన్వాడీ టీచర్ కుషనపల్లి మీనా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ మండలం తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ హాజరై మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు బాలింతలు తప్పకుండా అంగన్వాడి అందించే పోషకాహారాన్ని తినాలి అని "పోషణ పక్షం"కి సంబంధించి అవగాహన కార్యక్రమం లో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తగు సూచనలు తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తినాలి అని . మన దేశంలో పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో అదే విధంగా అధికంగా శిశు మరణాల రేటు జరుగుతున్నాయని. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడీ సెంటర్లలో జరిపించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అదేవిధంగా సిడిపిఓ సరూపారాణి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ఐదు సంవత్సరాలలో పిల్లలు క్రమం తప్పకుండా తమకు కేటాయించిన అంగన్వాడీ సెంటర్ కు వచ్చి అంగన్వాడి టీచర్లు అందించే పోషకాహారాన్ని బాలామృతాన్ని ఇంటిదగ్గర పిల్లలకు తప్పకుండా తినిపించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు ఎలాంటి పోషకాహారాన్ని తీసుకోవాలి అనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే ఆహారంలో చాలా విలువైన పోషకాలు ఉన్నాయని వాటిని తప్పకుండా తినాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు గాను అంగన్వాడీ సెంటర్ టీచర్ కుషనపల్లి మీనా లక్ష్మీనారాయణ ను పలువురు అభినందించినారు ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం ఎస్సై సౌజన్య ఐ ఎన్ టి సి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరం దామోదర్ రెడ్డి, సింగరేణి అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, రమాదేవి అంగన్వాడీ టీచర్లు, అనసూయ యాదలక్ష్మి ధనలక్ష్మి విజయలక్ష్మి తిరుమలేశ్వరి లక్ష్మి నాగమణి బాలింతలు, గర్భిణీ స్త్రీలు, స్థానికప్రజలు పాల్గొన్నారు

# వరిధాన్యంకొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మసీదు గూడెం ,నక్కలగూడెం, పెద్ద కొందూరు, ఏఎంసి చౌటుప్పల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కలిసి ప్రారంభించారు.సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు,పెద్ద, రాళ్లు,రంగు మారినధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏఈఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని తెలిపారు.అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ,సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,ఎంఆర్ఓ హరికృష్ణ కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు.రేపు అనగా 18.04.2025 రోజున ఉదయం 8.00 గంటలకు గుండ్ల బావి,8:30 పంతంగి,9.00 అంకిరెడ్డిగూడెం,10.00 తాళ్ల సింగారం కొనుగోలు కేంద్రాలను డిసీసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడతాయని సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.కావున సకాలంలో ఆయా ప్రాంత కొనుగోలు కేంద్రాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతు సోదరులు పాల్గొనగలరు.ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్స్ ధూర్వకృష్ణ ,గుండెబోయిన రూపమ్మమల్లయ్య,ఏఎంసి డైరెక్టర్స్ కాటేపల్లి నవీన్,పబ్బు శ్రీకాంత్ ,గజ్జెల కృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ,మాజీ ఏఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్,గిరికటి నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ లు వాకిటి భూపాల్ రెడ్డి ,బద్దం పాండు రెడ్డి, సుర్వి మల్లేష్ పాశం, సంజయ్ ,గుండు మల్లయ్య అలమశిపేట్ కృష్ణా,మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య,మాజీ ఎంపిటిసి కొండల్ రెడ్డి,జక్కడి జయేందర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, బక్క శ్రీనాథ్, కొత్త పర్వతాలు ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్,సుర్వి నరసింహ, సుర్కంటి రాంరెడ్డి ముప్పిడి శ్రీనివాస్,వెలుగ రాజశేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కే.భాస్కర్,సందగల్ల విజయ ,బాబా షరీఫ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,షాదీ ఖానా చైర్మన్ కరీం రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి,బోదాల రమేష్ గౌడ్, దేరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి,ఏఈఓ కృష్ణ,దాబెరా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.




# హిమోఫిలియాపై అవగాహన ర్యాలీ పాల్గొన్న డీ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ బి కళావతి భాయ్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర ప్రభుత్వ హాస్పిటల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిమోఫిలియా వ్యాది అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతిబాయ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈ హిమో ఫిలియా కొన్ని కుటుంబాలలో మేనరిక వివాహ సంబంధంల ద్వారా పుట్టిన పిల్లలకు వస్తుందని, తీవ్రమైన రక్త శ్రావం ఉంటుందని, రక్త%శీ% గడ్డ కట్టక పోవడం లాంటి సమస్య లు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ వైద్యుల ను సంప్రదించ వలసినదిగా కోరారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది హిమోఫీలియా పై ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మండలం పీహెచ్ సి దెందుకు రు, పీహెచ్ సి మాటూరు పేట మధిర పీపీ యూనిట్ వైద్యులు పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద...

చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను,పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు .,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక ) :



గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం లోని మానవపాడు నుండి చందాపూర్ వరకు రైతులకు ఉపయోగపడే రహదారి నిర్మాణ పనులు పరిశీలించి, గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆలంపూర్ మండలంలోని ర్యాలంలాడు గ్రామంలో పశు కొట్టాల నిర్మాణం,నర్సరీ అభివృద్ధి పనులను పరిశీలించారు.పనుల నాణ్యతను సమీక్షించిన అధికారులు వేగవంతంగా సమయపాలనతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించి జూన్ నాటికి నర్సరీలోని మొక్కలు కనీసం మీటర్ ఎత్తులో ఉండేలా అవసరమైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం అలంపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.ఉపాధి హామీ కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలి లేబర్ డిమాండ్ పై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షగ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. గ్రామాల వారీగా మైక్రో ప్లాన్లు సిద్ధం చేసి, లేబర్ మోబిలైజేషన్‌కు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు. ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు అయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు పద్మావతి,భాస్కర్,కేజీబీవీ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సూచన మేరకు మధిర మార్కెట్ యార్డు ను రెగ్యులర్ చేయడానికి సాధ్యా,సాధ్యాలపై అవగాహన కొరకు ఇప్పటికే రెగ్యులర్ మార్కెట్ గా ఉన్న ఖమ్మం మార్కెట్ యార్డ్ ను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు,వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ సెక్రటరీ కె చంద్రశేఖర్,సూపర్ వైజర్ దినేష్ కుమార్ తో కలిసి ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు లోని మిర్చి తదితర వాణిజ్య పంటల క్రయ,విక్రయాలను అక్కడ ఉన్న రైతులు, కమిషన్ దారు ట్రేడర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను మరియు యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు.

# ప్రభుత్వం రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం ప్రకటించాలి.

బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 17 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా పంట నష్టం జరగడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అకాల గాలి వాన బీభత్సానికి జరిగిన మొక్కజొన్న పంట ను అరటి తోటలను మరియు పొలాలు నేలమట్టమవడంతో వాటిని పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారాని వరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటలు నేలకూలి, నాశనమయ్యాయి. ఈ కారణంగా గ్రామాల్లో రైతులు అప్పుల బారిన పడే ప్రమాదంలో ఉన్నదని రైతుల పరిస్థితి నిజంగా హృదయాన్ని కలచివేస్తోంది. కొన్ని కుటుంబాల్లో పంటపై పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం లేకుండా పోయింది. చాలామంది రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు కోత కోయక ముందే నాశనం కావడంతో కన్నీటి పర్యంతరం అయ్యారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ గాలివాన బీభత్సంతో నోటికాడికి అందిన అన్నం మెతుకులు నేలరాలిన విధంగా పంట నాశనం అయ్యిందని పెట్టుబడి సాగుకు వడ్డీకి అప్పులు చేసి పంటను ఆరుగాలంకష్టించి చేతికందే సమయానికి ఇలా ప్రకృతి వైపరీత్యము వలన పంట మొత్తం నేలమట్టం కావడం చాలా దురదృష్టకరమని దీనిపై వెంటనే స్పందించి అధికారులు ప్రభుత్వం రైతులకు తగు న్యాయం చేయాలని ఈ దారుణ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది వెంటనే నష్టం అంచనా వేయడానికి అధికారులను పంపించాలి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని ప్రకటించాలి ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, బిజెపినాయకులు, మేకల సుమన్ కోమటి రాజశేఖర్, రైతులు, కోలా మల్లయ్య, కోలా కిషన్, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గండీడ్ ఏప్రిల్ 17 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రుసుంపల్లి. చిన్న వార్వాల్. జిన్నారం. రంగారెడ్డిపల్లి. మన్సూర్ పల్లి.పగిడ్యాల్. గ్రామాలలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి. గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు, అనంతా లక్ష్మారెడ్డి, కాజప్ప, మాజీ ఎంపిటిసి వెంకట్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కప్లాపూర్ ఆశన్న, ఏపీఎం బాలకృష్ణ, ఏ ఈ ఓ లు, శివలీల, సమత, గౌతమి, నాయకులు ఆశిరెడ్డి, రవీందర్ రెడ్డి, శంకరయ్య, ఆంజనేయులు గౌడ్, భీమయ్య, యాదయ్య గౌడ్, తిమ్మారెడ్డి, తిరుపతయ్య, మోహన్ రెడ్డి, దస్తయ్య, రాజు వెంకటేష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేటర్ పలు అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం, ఏప్రిల్ 17



ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్ బూరుగడ్డ పుష్పనగేష్ ,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ పవన్,ఎఎంసి సురంజన్,ఇంజనీరింగ్ డిఈ నరేంద్ర,ఎఈ దివ్య తేజ,ఎలక్ట్రికల్ డిఈ లక్ష్మీప్రియ,ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్,కమ్యూనిటీ ఆఫీసర్ జ్యోతి,ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య,ఎలక్ట్రిసిటీ ఎఈ తిరుపతమ్మ,యుబిడి మేనేజర్ మానస,హెచ్ఎంయూఎస్ డిజిఎం శివకృష్ణ,మేనేజర్ లోకేశ్,నేషనల్ హైవే ఎఈఈ శ్రీకాంత్,డాక్టర్ కల్పన,సానిటేషన్ ఎస్ఆర్పి మల్లికార్జున్,ఇతర ఇతర అన్ని విభాగాల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశంలో జరుతున్న జరగనున్న పనుల అభివృద్ధి గురించి చర్చించి త్వరలోనే మేయర్,ఎంఎల్ఎ గార్లతో కలిసి బాలవిహార్ పార్క్,సండే మార్కెట్ సీసీ రోడ్,12,13వ బ్లాక్ లలో సీసీ రోడ్,నూతన ఆక్టోగొనల్ పోల్స్,సండే మార్కెట్ రోడ్ విస్తారణ లో పోల్,ట్రాన్స్ఫర్మర్ షిఫ్టింగ్ కొరకు,నూతన లైటింగ్,ఇతర ఇతర పనుల కొరకు ప్రారంబోస్తవం జరగనున్న పిమ్మట త్వరత్వరగా పనులు పూర్తి చేయించాలి అని డిసి,అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్.అలాగే త్వరలోనే సుమారు 1.60 కోట్ల సీవరేజ్ లైన్ లు మంజూరు కానున్నాయి కావున వాటి కొరకు సీసీ రోడ్ ల ప్రతిపాదన పూర్తి చెయ్యాలి అని సీసీ రోడ్ కొరకు నిధులు మంజూరు చేయిస్తాం అని హామీ ఇచ్చిన కార్పొరేటర్.అలాగే ఈ వేసవికాలంలో కరెంటు సమస్య లేకుండా చూడాలి అని ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియచేసిన కార్పొరేటర్ గారు.జలమండలి అధికారులకు ఈ కాలంలో నీటి సమస్య లేకుండా చూడాలి అని తెలుపడం జరిగింది.శానిటేషన్ సమస్య రాకుండా చూడాలి అని,వారంలో రెండు రోజులు ఉదయం 5 గంటలకు బస్తీ,కాలనీ లలో శానిటేషన్ నిమిత్తం అధికారులకు మార్నింగ్ వాక్ చేయనున్నాము అని తెలిపిన కార్పొరేటర్.పెన్షన్ దారులు పెన్షన్ కావలసిన వారు తమ యొక్క ప్రూఫ్ లతో ఫార్మ్ నింపి పటాన్చెరు,రామచంద్రపురం జిహెచ్ఎంసి కార్యాలయాలలో అందచెయ్యాలి అని కార్పొరేటర్ గారు తెలిపారు.

# బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు ఏప్రిల్ 17,



జిన్నారం మండలం మరియు బొల్లారం మునిసిపల్ బి ఆర్ స్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేయండిపఠాన్ చెరువు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆధార్ష్ రెడ్డి,ఈ రోజు జిన్నారం మండలం వివిధ గ్రామాల నుండి నూతనంగా ఎనికైనా పఠాన్ చెరువు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ ఇంచార్జ్ ఆధార్ష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆధార్ష్ రెడ్డి, 19-4-2025 రోజున గడ్డపోతారం పులిగిల్లి ఫంక్షన్ హాల్ లో జిన్నారం మండలం మరియు బొల్లారం మునిసిపల్ బి ఆర్ స్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేయాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్,శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ, కదీర్,మోహన్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, భీమ్ రావు, గణేష్,ఆంజనేయులు, కదీర్,శ్రీనివాస్ గౌడ్,మంద రమేష్, శ్రీకాంత్ గౌడ్, రాము, గోపి, భ్రమెన్ దర్ గౌడ్, శేఖర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, బల్ రాజ్, అనిల్ వీరేష్, బిక్షపతి, పాషా,రాజేష్ రెడ్డి, మహేష్ యాదవ్, సాయి గౌడ్, అశోక్, నిఖిల్ గౌడ్, వాడే రాము, సుభాష్ తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 17 కొండమల్లేపల్లి.





భూభారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన తర్వాత ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంతో 80% సమస్యలు తహసిల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని ,తక్కిన 20% ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి ద్వారా కోర్టు కేసుల సమస్యల పరిష్కారానికి కూడా అవకాశం ఉందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అన్నారు. భూభారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులందరూ చట్టం గురించి తెలుసుకోవాలని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ధరణి వల్ల అనేక సమస్యలు ఉండేవని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని పేద రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంలో భాగంగా సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నదని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి ధాన్యం కొంటున్నదని, ఆ ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, ఎవరు చేయనివిధంగా కులగనన చేపట్టడం జరిగిందని, అలాగే ఎస్సీ వర్గీకరణను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకాలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఈ చట్టం ద్వారా వికేంద్రీకరణ కల్పించడం జరిగిందని, ధరణిలో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతిలో కేవలం 6 షెడ్యూళు మాత్రమే ఉన్నాయని, భూ భారతిలో సమీకృత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. నాలుగు నెలలుగా అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, భూములకు సంబంధించి నక్ష, సర్వేనెంబర్, ఇతర వివరాలన్నీ శాస్త్రీయమైన పద్ధతిలో భూ భారతిలో పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లకు సంబంధించి 30 రోజుల్లో కాకుంటే ఆటోమేటిక్ గా 31వ రోజు మ్యుటేషన్ అవుతుందని, అలాగే భూ భారతి చట్టంలో రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసుకునే అవకాశం ఉందని, ఇదొక చారిత్రాత్మక అడుగు అని అన్నారు. అలాగే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు సైతం పరిష్కారానికి భూ భారతిలో అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సహాయం కోరిన వారికి ఉచితంగా న్యాయవాదిని కూడా అందిస్తుందని తెలిపారు. ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతి పొరటల్ లో ఆరు షెడ్యూల్స్ ఉన్నాయని, భూ భారతిపై అవగాహన కోసం ఈ నెలాఖరు వరకు అన్ని మండల కేంద్రాలలో అవగాహన సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ భారతిలో రైతు సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్ కు వెళ్లే అవకాశం కూడా ఉందని అన్నారు. అంతకుముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తదితరులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ హుస్సేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కరకట్ట నేషనల్ హైవే కి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో మాట్లాడిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కునవరం రోడ్ లో నూతన కరకట్ట పనులు నేషనల్ హైవే కి సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్,మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్,నేషనల్ హైవే కి సంబంధించిన అధికారులతో మీటింగ్ ఏర్పాటుచేసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి తెలియజేయడం జరిగింది.ఎమ్మెల్యే కి కరకట్ట నేషనల్ హైవేకి సంబంధించిన ప్లానింగ్ వివరించారు.ఈ వర్షాకాలం మొదలయ్యేలోపు పనులు పూర్తి చేసి వరద నీరు ఇళ్లల్లోకి రాకుండా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు...

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట కరీంనగర్ జిల్లా అపర భద్రాద్రిగా పిలిచే ఈ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంటే 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ 13 రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు మరియు పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగింది. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ మరియు ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేసాం. ధర్మకర్తల మండలి మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామ్. మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ డబ్ల్యూ ఎస్ ,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు మరియు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# పాకనాటి బాల్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్ నగర్ ఏప్రిల్ 17(ప్రజా గొంతుక)



నందిగామ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీపాల్ రెడ్డి సోదరుడు బాల్ రెడ్డి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా, గురువారం మామిడిపల్లిలోని వారి స్వగృహంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యలంరెడ్డి అంజయ్య యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన బాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, తమ పార్టీ తరపున ప్రతి ఒక్కరూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సోదరుల సంక్షేమమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చెప్పక తప్పదు అన్నారు సన్నపు వడ్లు ఒక క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం బార్ధన్ సంచులు టెంట్లు తాటిపత్రిలు మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు మార్కెట్ కు తీసుకువచ్చే వడ్లు 41 కిలో కన్నా ఎక్కువ తీసుకుంటే రైతులచ్చి తమ ఫిర్యాదు చేస్తే సహకార సంఘాల సెంటర్స్ మరియు ఐకెపి సెంటర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ మల్లేశం గ్రేట్ టు సెక్రెటరీ రాజు జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట మండల అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్ శ్రీపాల్ రెడ్డి మాదాసి సునీల్ ఎన్ రాజేశ్వర్ రావు టి శ్రీనివాస్ ఎం సురేష్ గడ్డం దీక్షిత్ ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు కనపర్తి లింగారావు అంబాల రాజు బండారి ప్రశాంత్ మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము తదితరులు పాల్గొన్నారు

# కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల అధ్యక్షులకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చేతుల మీదుగా గ్రామ శాఖ అధ్యక్షులకు అందించడం జరిగినది. అనంతరం కార్యకర్తల్లను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పెద్ద ఎత్తున చేసిన ఘనత మునుగోడు నియోజకవర్గానికి దక్కిందని అన్నారు. పార్లమెంట్ స్థాయిలో రెండవ స్థానం రాష్ట్రస్థాయిలో 19వ స్థానంలో మునుగోడు నియోజకవర్గం నిలిచిందని పేర్కొన్నారు.అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖలను ఏర్పాటు చేస్తూ మండల కమిటీలను పూర్తి చేయుటకు పార్టీ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. చౌటుప్పల్ మండలం సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నియోజకవర్గం లో దక్కించుకుందాం అన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని వారికి పార్టీ గుర్తింపు పదవులలో స్థానం కల్పించే విధంగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపినారు. అదే విధంగా మునుగోడు నియోజకవర్గంలో సమావేశాలను ఏర్పాటు చేసి శాఖలను పూర్తి చేస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి వరకాల వెంకటేశు గౌడ్ పట్టణ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి పిలివేరు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి సురేందర్ రెడ్డి నూనె వెంకటేశం ఆకుల శంకరయ్య భువనగిరి కుమారు లక్కారం చింతల శ్రీను గోషిక పాండు మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గోకినేని మండల ప్రచార కార్యదర్శి కృష్ణ తేజ గుర్రం నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# కుల వివక్ష చూపిన హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

విద్యార్థులపై కుల వివక్షత చూపిన రామచంద్రుని పేట ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఐటిడిఏ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్, టీజీఏఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు మల్లుదొర, ఎస్ఎఫ్ఐ సంద్రా ఉపేందర్ నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచాలని కుల మతం భేదం లేకుండా అందరికీ ఒకే విద్యని అందించాలని విద్యార్థులకు కులాలతో కూడిన విద్యను కాకుండా నాణ్యమైన విద్యని స్వచ్ఛమైన విద్యని విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచే విద్యని కులాల పేరు లేకుండా విద్యని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై ఐటీడీఏ అధికారులు డి డి, ఏ టి డి ఓ ,అధికారులు వచ్చి విద్యార్థులని విచారణ చేశారని వివరణ అడిగితే పొంతనలేని సమాధానం చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారని వారు అన్నారు. విద్యార్థిని ఇంటికి వెళ్లి జరిగిన ఘటనపై వివరణ తీసుకొని పూర్తిస్థాయి విచారణ చేయకుండానే వెడ్డి నుండి వెళ్లిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ నాయకులు అడిగినప్పుడు విద్యార్థిని ఒక్కొక్క సమాధానం చెబుతుందని వారంటూ హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి అధికారులు హాస్టల్ రాకుండా వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని నాయకులు విమర్శించారు. ఐటిడిఏ పై అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని సమస్య జరిగినప్పుడు తోతూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు కాబట్టి మళ్ళీ మళ్ళీ సమస్యలు పురాణావతం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు ఎంక్వయిరీ చేసిన విషయాలని బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు రోజుల కిందట జరిగిన ఘటనపై పూర్తి సమాచారం హెచ్ఎం ఇవ్వకుండా ప్రవేట్ పంచాయతీ చేసి అగ్రిమెంట్ రాసుకొని ప్రవేట్ పంచాయతీకి హెచ్ఎమ్ కూడా వెళ్లడం దారుణమైన విషయమని వారన్నారు ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ హాస్టల్లో సమస్య వచ్చినప్పుడు పై అధికారులకు తెలియజేయకుండా ఆ విషయాన్ని అక్కడే కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తూ కాలం గడుపుతున్న హెచ్ఎం పై ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకుంటారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థిని సెల్ఫీ వీడియో విచారణ పూర్తి స్థాయిలో చేసి వేగవంతంగా సమస్యని పరిష్కారం చేయాలని వారు ఐటిడిఏ అధికారులని డిమాండ్ చేశారు. గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో అనేక సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలు ఆదివాసి సంఘాలు బాయ్స్ టీచర్స్ ని ఉంచకూడదని చెప్పినప్పటికీ అదే పద్ధతిలో ఐటిఐ అధికారులు కొనసాగించడం వలన ప్రతిసారి ప్రతి హాస్టల్లో సమస్యలు తలెత్తుతున్నాయని సాయంత్రం 6 దాటితే హాస్టల్లో బాయ్స్ టీచర్స్ ని ఉంచకుండా ప్రధాన బాధ్యత లల్లో నియామకాలు లేకుంటే సమస్యలు జరగకుండా ఉంటాయని వారు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఐటీడీఏ అధికారులు స్పందించి హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని, గర్ల్స్ హాస్టల్ లో గర్ల్స్ హెచ్ఎం ని నియమించాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో %ూణూఖ% భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు దాసరి సాయన్న, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొరసా రామచంద్రయ్య ఏజెన్సీ పటేల్ పరిషత్ అధ్యక్షులు ఎస్పీ డివిజన్ నాయకులు రేసు ఆదినారాయణమూర్తి నాగయ్య విద్యార్థిని తల్లిదండ్రులు సురేష ,పార్వతి, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.




# తక్కువ ధరకు అమ్ముకొని దళారుల చేతిలో మోసపోవద్దు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ నందు పిఎసిఎస్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే రైతులు దాన్యం అమ్మకాలు చేయాలని దానికి ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి 2320 రూపాయలు సాధారణ రకానికి 2,300 మరియు సన్న రకము ధాన్యమునకు బోనస్ 500 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు.రైతులు ఇట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్మకాలు జరుపుకొని ప్రభుత్వం మద్దతు ధర పొందగలరు.దళారుల చేతిలో తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దు అని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింత దామోదర్ రెడ్డి వైస్ చైర్మన్ చెంగున అంజయ్య చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ ఎంఎఓ నాగరాజు మార్కెట్ కమిటీ కార్యదర్శి వీ రవీందర్రెడ్డి పిఎసిఎస్ సీఈవో రమేష్ మార్కెట్ కమిటీ గౌరవ సభ్యులు ఢిల్లీ చంద్రకళ సప్పిడి సంజీవరెడ్డి పబ్బు శ్రీకాంత్ గౌడ్ వెంకటేశం గౌడ్ ఎండి గౌస్ ఖాన్ కరంబోతు శంకర్ నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్లు దుర్క కృష్ణ గుండెబోయిన రూపమ్మ నాయకులు పబ్బు రాజు గౌడ్ వెలగ రాజశేఖర్ రెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ గుండు మల్లయ్య బొంగు జంగయ్య సందగల విజయ బాబా షరీఫ్ కాసర్ల శ్రీనివాసరెడ్డి అంతటి బాలరాజు కామిశెట్టి భాస్కర్ అచ్చయ్య వెంకన్న రావుల స్వామి పెద్దింటి బుచ్చిరెడ్డి బొడ్డు శ్రీనివాసరెడ్డి నిరంజన్ గౌడ్ రాంరెడ్డి మాధవరెడ్డి కొండల్రెడ్డి బక్క శ్రీనాథ్ భూపాల్ రెడ్డి అర్థ వెంకట్ రెడ్డి బొబ్బిళ్ళ మురళి ఎండి కరీం బొజ్జ బుచ్చయ్య పందుల రాజేష్ సామకూర యాదయ్య లింగస్వామి భత్తుల లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## బస్సు సౌకర్యం కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 17 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం లోని ఎల్లాయగూడెం, పాపయ్యపేట, బొజెర్వు పరిసర ప్రాంతాలలో ఉన్న తండాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి .గతం లో నర్సంపేట నుండి నాగారం వరకు బస్సు నడిపేవారు, తరువాత రోడ్లు బాగా లేదని ఆర్టీసీ యాజమాన్యం బస్సు సౌకర్యం నిలిపివేశారు. కానీ ఇప్పుడు రోడ్లు మరమ్మత్తులు పూర్తయినవి, కావున మళ్ళీ బస్సులు యధావిధిగా నడిపి, ప్రయాణికులకు , విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధికారులను కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు

ప్రమాదానికి గురైన కుటుంబానికి చేయూత నిచ్చి మానవత్వం చాటుకున్న మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం మండలం మన్సాన్పల్లి గ్రామంలో బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులిద్దరికీ డిసెంబర్ 13వ తారీకు శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర యాక్సిడెంట్ లో భార్యాభర్తల ఇద్దరూ కాళ్లు విరిగాయి. ఈ పరిస్థితులలో కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందిగా అయ్యింది. ఈ తరుణంలో ముగ్గురు కుమారులు మొదటి కుమారుడు శివ వయసు 10 సంవత్సరాలు మహేశ్వరం లో షాపులపంటి నేను పని చేస్తాను, మాకు తిండికి లేక ఇబ్బందిగా ఉంది. మీ షాప్ లో అని చేస్తాను అని అన్ని షాపులో తిరుగుతున్నాడు ఈ తరుణంలో షాపు యజమానులు పోలీస్ స్టేషన్ పోలీసు చెబితే పెట్టుకుంటామని చెప్పటంతో ఇద్దరు పిల్లలు మహేశ్వరం సిఐ కలవడం జరిగింది. వెంటనే సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ మానవత దృక్పథంతో స్పందించి వాళ్లు నివాసముంటున్న మనసాన్పల్లి లో ఇంటికి వెళ్లి వారికి పరామర్శించి తినడానికి బియ్యము, సరుకులు, పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా పిల్లలకి పనికి పంపించవద్దు అని చెప్పారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు, పిల్లలు గొప్పగా చదువుకోవాలి,

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్రో న్యూస్, (ఏప్రిల్ 17)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని




శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలోనేటి యువతకు ఆదర్శం భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే యువ నాయకుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేసి భారీ కేక్ కట్ చేసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్ కె. రషీద్, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, పద్మా రెడ్డి, దేశగాని సతీష్, నాగిరెడ్డి,కొంపల్లి ప్రశాంత్ యాదవ్,కొరవి గంగయ్య, పోలోజు మహేష్, నర్సిరెడ్డి, సురేష్ నాయక్, నరేష్, రాజశేఖర్,నవీన్ పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులోకి వచ్చిన రైల్వే అండర్ బ్రిడ్జి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిరలో గల అండర్ బ్రిడ్జిని( చీకటిమోరి) పరిశీలించిన అఖిలపక్షం నేతలు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా సిపిఎం డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు సిపిఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు పట్టణ కార్యదర్శి పడికంటి మురళి మండల కార్యదర్శి మందా సైదులు అండర్ బ్రిడ్జిలో సక్రమంగా ఫ్లోరింగ్ చేయకపోవడం వల్ల అండర్ బ్రిడ్జి లో మురుకు నీరు నిల్వ ఉంటుందనీ అఖిలపక్షం నేతలు గ్రహించారు అదేవిధంగా రాత్రి వేళలో రైల్వే అండర్ బ్రిడ్జిలో లైట్లు ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నేతలకు ఆ ప్రాంత ప్రజలు విన్నవించారు.




## న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

బాల్యం వెంకటచలపతి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ బారసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట కోర్టు న్యాయవాది అయిన ఎం. కిషోర్ అడ్వకేట్ మీద ప్రైవేటు వ్యక్తుల దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ కోర్టు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటచలపతి మాట్లాడుతూ రోజురోజుకీ న్యాయావాదుల మీద దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్,తాడూరి పరమేష్, శ్రీశైలం,కానుగు వెంకటయ్య,గర్దాస్ రాఘవేంద్ర ,భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు 18.04.2025 దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి పర్యటన షెడ్యూల్.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 17 కొండమల్లేపల్లి

ఉదయం 09:00గంటలకు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు స్ప్రింక్లర్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 09:30 గంటలకు దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు, గ్రామీణ బ్యాంక్ ప్రక్కన హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ను ప్రారంభిస్తారు.ఉదయం 10:30గంటలకు గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:30గంటలకు చందంపేట మండల పరిధిలోని గుంటిపల్లి గేట్ వద్ద యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం దేవరకొండ నియోజక వర్గంలో పలు శుభకార్యాల్లో పాల్గొంటారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయద్దూ...

ప్రజాగొంతుక(పాపన్నపేట ఏప్రిల్ 17)

మండలంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం ఆయన మిన్ పూర్, యూసుఫ్ పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.








## "తులం బంగారం ఎక్కడ?"

ప్రభుత్వాన్ని నిలదీసిన కందుకూరు మహిళలు
కళ్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కొద్దిగా ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ కార్యక్రమంలో 105 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.అయితే, చెక్కులు అందుకున్న మహిళలు ఒక్క మాటతో అధికారులను ఆశ్చర్యపరిచారు %–% "తులం బంగారం హామీ ఏమైంది?" అని వేదికపైనే ప్రశ్నలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ, ఆ హామీని నిలబెట్టుకోవాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని. ఇప్పటికైనా ప్రభుత్వానికి బుద్ధి తెచ్చుకొని, హామీలను అమలు చేయాలి," అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇందిరా డైరీ సభ్యులకు అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలల ప్రాజెక్టు అయినటువంటి ఇందిరమ్మ మహిళ డైరీ పై బోనకల్లు మండలం గోవిందపురం (అ)గ్రామంలో ఇందిరా డైరీ లో మెంబర్షిప్ కట్టిన సభ్యులందరికీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పథకంలో గేదెలతో పాటు పాలిచ్చే ఆవులను కూడా ఇచ్చే అవకాశం ఉంది కనుక సభ్యులందరూ సకాలంలో డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలని ఇంకా సభ్యులుగా చేరిన వారు వెంటనే ఇందిరా డైరీ లో మెంబర్షిప్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరా డైరీ సభ్యులు వీ ఓ, వీ ఓ ఏ లు మండలం ఏపీఎం సురేంద్ర బాబు డీపీఎం రాజారావు ఇందిరా డైరీ సిసి వెంకటేశ్వర్లు క్లస్టర్ సీసీ ఝాన్సీ గ్రామ పెద్దలు భాగం నాగేశ్వరావు గారు భాగం పాపారావు డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

## లక్కీ డ్రాలో గెలుపొందిన సహస్ర

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా ఆంధ్రజ్యోతి కార్యాలయంలో ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవ సందర్భంగా కార్ అండ్ బైక్ రేస్ లో హైదరాబాద్ యూనిట్ లక్కీ డ్రాలో కులకచర్ల మండల కేంద్రానికి చెందిన రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ కుమార్తె మోత్కూర్ సహస్ర ఆంధ్రజ్యోతి కన్సోలేషన్ బహుమతి గెలుపు పొందినారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్కులేషన్ మేనేజర్ రవికుమార్ జిల్లా పీసీ ఇన్చార్జి గిరీష్ కుమార్ ఏసీఓ బంధయ్య చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున సిఐటియు చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలియజేశారు.నేటికి 29 కార్మిక చట్టాని రద్దు చేసి కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు.కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు.దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐయన్ టియు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ ,రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, జిల్లా కమిటి సభ్యులు బత్తుల దాసు, ప్రతిష్ట యూనియన్ నాయకులు జనరల్ సెక్రటరీ గడ్డం వెంకటేశం ,భవన నిర్మాణ సంఘం నాయకులు కలకుంట్ల శివ ,నెల్లికంటి నర్సింహ ,జాజుల భిక్షపతి , ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు దేవయ్య, కోటయ్య గ్రామ పంచాయితీ యూనియన్ మాంద్ర శ్రీను ,పాపయ్య, ప్రతిష్ఠ యూనియన్ నాయకులు డివియం ,యాదయ్య , శ్రీనివాసులు , గోవర్ధన్ , దేవేందర్ రెడ్డి , అంజయ్య , రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇక్రిసెట్ లో చిరుతల కలకలం,

బోనులో చిక్కిన చిరుతప్రజా గొంతుక న్యూస్ రామచంద్రపురం ఏప్రిల్ 17

పటాన్చెరువు లోని ఇక్రిసెట్ క్యాంపస్ లో కొన్ని రోజులుగా తిరుగుతున్న రెండు చిరుత పులిలో ఒకటి నిన్న రాత్రి బోన్ లో ఫారెస్ట్ అధికారులకు చిక్కింది, ఉదయం గురువారం ఈ చిరుతను సురక్షితంగా బంధించిన అధికారులు దానిని వైద్య పరీక్షల కోసం హైదరాబాదులోని నెహ్రూ జూవాజికల్ పార్క్ తరలిస్తున్నారు, మరో చిరుత కోసం మేకలను ఎరగా వేయడం జరుగుతుంది ఫారెస్ట్ అధికారులు తెలిపారు, కొన్ని రోజులుగా ఇక్రిసెట్ ఎంప్లాయిస్ భయాందోళనలో విధులు నిర్వహిస్తున్నారు మరొక చిరుత గురించి అన్వేషణ జరుపుతున్నారు,

## పోషణ పక్వాడా షెడ్యూల్ ప్రకారంఅనుముల ప్రాజెక్ట్ హాలియా అంగన్వాడి టీచర్స్ కు సమావేశం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా :ఏప్రిల్:17





పోషణ పక్వాడా షెడ్యూల్ ప్రకారం అనుముల ప్రాజెక్ట్ హాలియా మండలం అంగన్వాడి టీచర్స్ కు సమావేశం ఏర్పాటు చేసి సిడిపిఓ ఉదయశ్రీ మేడం మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, పోషణ ట్రాకర్ లబ్ధిదారుల మాడ్యూల్ పరిచయం చేయడం జరిగింది, ఈరోజు కార్యక్రమంలో పోషణ జాతర లో భాగంగా ఆహారాల వంట ప్రదర్శనలు, ప్రీ- స్కూల్ మోడల్ , పెరుగుదల పర్యవేక్షణ, ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం,నిర్వహణ.ఆరోగ్య పరీక్షలు, మరియు అంగన్వాడీ కేంద్రాలలో ఆకలి పరీక్ష నిర్వహణ మరియు ఎస్ ఎస్ ఎఫ్ పి ప్రోటో కాల్ పై అవగాహన కార్యక్రమాలు, మరియు కౌమార బాలికలు మరియు సంరక్షకులతో సమావేశాలు ఏర్పాటు చేసి హ్యాండ్ అండ్ డెమోస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తదుపరి గర్భవతులకు , 1000 రోజుల ప్రాముఖ్యత అనగా గర్భం దాల్చిన దగ్గర నుండి శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు పోషణలోపానికి గురి కాకుండా తీసుకోవలసిన పోషకాహారము , హెల్త్ చెక్ అప్స్ ఐ ఎఫ్ ఏ క్యాల్షియం, బరువు, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాల ప్రాముఖ్యత ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఆరు నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం తల్లిపాలతో పాటు ప్రతినెల పిల్లల బరువు వారి యొక్క పోషణ స్థాయిని అంచనా వేయడం పై వివరించడం జరిగింది, అన్ని పోషక విలువలు ఉన్న వంటల ప్రదర్శన నిర్వహించడం జరిగింది ప్రీస్కూల్ కార్నర్స్ కూడా పెట్టడం జరిగింది, తదుపరి గర్భవతులకు సీమంతాలు ,3సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం, ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసనలు చేయడం జరిగింది తదుపరి ర్యాలీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా, ఎంపిడిఓ, సుజాత, డాక్టర్ రామకృష్ణ , మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, టి యం టి పద్మ , ఏ సి డి పి ఓ సువర్ణ, జిల్లా ఉమెన్ ఎంపవర్ రిబ్కా ,సూపర్వైజర్స్ కే. రమాదేవి, సైదా బేగం, ఫరీదా,యాదమ్మ, శశికళ, బి సి పవన్,అంగన్వాడీ టీచర్స్ గర్భవతులు తల్లులు మహిళలు కిషోర బాలికలు పాల్గొనడం జరిగింది

## వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఏప్రిల్ 17 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మంగళ వారం సాయంత్రం కురిసిన వడగళ్ల వాన కు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో పంటలు దెబ్బతిన్న విషయం విదితమే గురువారం శాయంపేట మండల కేంద్రానికి చెందిన కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ బుధవారం రోజున ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను ఇచ్చాను అన్నారు.కావునా రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి రైతులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చాలా చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసని చంద్ర ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబాసి కృష్ణమూర్తి, బోనపెల్లి రఘుపతి రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతులకు భూ భారతి...

-రైతులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నారు.
- గత ప్రభుత్వం ఉన్నప్పుడు ధరణి ప్రోటల్ పెట్టి రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసింది.
ధరణి ప్రో టల్ పైన యావత్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, గతంలో నిరాసనలు ధర్నాలు రాస్తారోకలు చేయడం జరిగింది.
- 24/11/2022న ధరణి పోర్టల్ పైన నిరాసనలు ధర్నాలు రాస్తారోకలు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చే పట్టింది.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కౌసర్ బేగ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు భూ భారతి తీసుకు రావడం వలన రైతన్నల సమస్యలు తీరుతాయని ఆయన అన్నారు. గతంలో 1967 లో భూ సర్వేలు జరిగినాయి ఆనాటి నుండి ఈనాటి వరకు 58 సంవత్సరాలు సర్వేలు పక్కడబందిగా గత%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలే కొనసాగుతూ వచ్చాయి మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం భూ సమస్యలను చేయలేకపోయింది. ఆనాడు కేంద్ర బడ్జెట్ తో రైతులకు మేలు చేయలేకపోయింది. టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ధరణి హెూటల్ పెట్టి రైతులను అనేక సమస్యలతో సమస్యలతో సతమతం చేసిన విషయంఆయన గుర్తు చేశారు. ధరణి పోర్టల్ లో భూమికి సంబంధించిన అనేక సమస్యల పైన రైతూలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ.. తిరిగిన వారికీ సమస్యలకు పరిష్కార మార్గం లేక రైతన్నలకు అయోమయంలో ఉండేవారు. తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం భూ భారతి ప్రవేశపెట్టడం జరిగింది అన్నారు.



## ఇందిరా డెయిరీ పాడి గేదెల లబ్ధిదారుల అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




భావితరాల భవిష్యత్తు కోసమే ఇదిర డెయిరీ పథకం పేదప్రజల ఆర్థిక లబ్ధి పొందటమే ప్రభుత్వ లక్ష్యం మహిళలు కోటీశ్వరులు కావటమే బట్టి విక్రమార్క కల ఇందిరా మహిళా డెయిరీ పాడి గేదెల లబ్ధిదారుల అవగాహన కార్యక్రమం మధిర మండలం తొండలగోపవరం గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఏ యం సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థిక స్వలాభం పొందాలి అనేది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కల భట్టి ఆశయాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకొని మహిళలు చిన్న పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకొని మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి అని అద్దంకి రవికుమార్ ప్రజలకి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కోటేశ్వరరెడ్డి మండల కో ఆర్డినేటర్ రమాదేవి గ్రామ శాఖ చేబ్రోలు కృష్ణ గ్రామ నాయకులు కన్నం సాహెబ్ నరసింహారావు లక్ష్మణరాజు కాశీబోయిన శ్రీనివాసరావు శేషు సత్యం సాంబయ్య వాసిరెడ్డి వెంకటరావు వాసిరెడ్డి రవికుమార్ బొబ్బిళ్ళ వీర్లా వెంకయ్య ఐలపోగు దాసు పెసరమెల్లి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# కోళ్ల పడకల్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిధి గాకేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ ఆధ్వర్యంలో కోళ్ల పడకల్ గ్రామంలో జై బాపు %-% జై బీమ్ %-% జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నాయకులు కేఎల్ఆర్ హాజరుకానున్నారు.అలాగే ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొననున్నారు.సామాజిక న్యాయం, సమానత్వం,మరియు రాజ్యాంగ విలువలపై చైతన్యాన్ని పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# గాలికుంటువ్యాధినివారణ కార్యక్రమాన్నిరైతులు సద్వినియోగం,చేసుకోవాలి...

పశుసంవర్ధకశాఖఅధికారి డాక్టర్. వెంకటేశ్వర్లు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాప్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

కేంద్రప్రభుత్వఆర్థికసహాయంతోనిర్వహించబడుతున్న(ఎఫ్ఎండికంట్రోల్ ప్రోగ్రాం)గాలికుంటువ్యాధి నివారణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 15/ఏప్రిల్/2025 నుండి 14/మే/2025వరకునిర్వహించుటకురాష్ట్రపశు సంవర్ధక శాఖ చర్యలుచేపట్టినది. అందులో భాగంగానేఈ గాలికుంటువ్యాధినివారణ టీకాలు (3) నెలలు వయస్సు పై బడినఅన్ని పశువులకువేయబడును. కార్యక్రమంలోభాగంగా పశు సంవర్ధకశాఖఅధికారి డాక్టర్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం కొండేరుమరియుఇట్టిక్యాలగ్రామాల్లోపశువులకు గాలికుంటు వ్యాధి నివారణటీకాలువేయటంజరిగింది.ఈకార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారిడా.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లుపాడిరైతులతో మాట్లాడుతూ,వైరస్ సూక్ష్మజీవివల్లపశు వులకునోరు,కాలిగిట్టల,మధ్యపుండ్లుఏర్పడి,అనతి కాలంలో గాలి ద్వారా వ్యాపించేవ్యాధి,అందుకేదీన్నిగాలికుంటువ్యాధి (రోగం)అంటారనిఆయన తెలియజేశారు. ఈ వ్యాధి సోకిన పశువులు ముడుచుకొనిపడుకుంటాయి,జ్వరం అధికంగా 105ఫారిన్,డిగ్రీలుపైబడి వుంటుంది.నోరు,నాలుక భాగములో పుళ్ళు వుండి, మేత మేయవు, నెమరు వేయవు, పాల దిగుబడి తగ్గుతుందనీ ఆయన తెలిపారు. నోటి నుండిసొంగలాగానురుగువస్తూ,పశు వులుదగ్గుతాయనీఆయనతెలిపారు. గిట్టలమధ్యఎర్రబడి, మెర్రబడి కుంటుతాయి. వ్యాధి సోకిన దూడలు 30-40 శాతం వరకు చనిపోతాయనీ ఆయన తెలిపారు.చూడిపశు వులుఈసుకుపోయిరైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందనీఆయన తెలిపారు.కాబట్టిపాడిరైతులుతప్పకుండాతమపశువులకు గాలికుంటు వ్యాధి నిరోధకటీకాలువేయించుకొని పశు సంపదను కాపాడుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో 80 తెల్ల పశువులు (గోవు జాతి),186గేదెలకుటీకాలు వేయటం జరిగిందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపశువైద్యాధికారులు డా.భువనేశ్వరి, డా.ఆర్.వినయ్,కుమార్ పశు వైద్యసిబ్బంది,మాసుమన్న,సబీనా,రామకృష్ణ, గోపామిత్రవిజయ్ భాస్కర్,రాజేంద్ర సింహ, భారతీష్, శ్రీరాములు తదితరులుపాల్గొన్నారు



# పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన డాక్టర్ కోటా రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర మండలం మాటూరు గ్రామంలో గ్రామ మాజీ ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరావు సతీమణి అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకోని వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట పి ఏ సి ఎస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి కొట్టే విజయలక్ష్మి జనార్ధన్ రావు తదితరులు ఉన్నారు.

# చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మితమైన బీటీ రోడ్డును సందర్శించిన జిల్లా ఎస్పీ


ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నిషేదిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామం నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్లు బీటి రోడ్డును జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు ఇప్పటి వరకు పూర్తయిన మరియు నిర్మాణంలో ఉన్న కాజ్ వే లు,కల్వర్ట్ ల పనులను పరిశీలించారు.అనంతరం పూసుగుప్ప చేరుకొని అక్కడ నుండి ఇటీవల పూర్తయిన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శించారు.సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం మరియు భీమారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు.నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప,చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటళ్లను ప్రారంభించనున్నామని అన్నారు.అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి. సిబ్బంది పాల్గొన్నారు.









# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ జిల్లా మేనమామ వలుపదాసు రాజన్న లావణ్య దంపతుల రెండవ సుపుత్రుడు అక్షిత్ ప్రశాంతి తో మాట ముచ్చట కార్యక్రమానికి పాల్గొని ఆశీర్వదించి అక్షింతలు వేసిన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,రామ సాధన,రామ ధనవర్షిని తనతో పాటు వలపదాసు ఫ్యామిలీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీచూపినమార్గంలోనే..జై బాపు జై భీమ్ జై సంవిధాన్

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం కోళ్లపడకల్, పొరండ్ల, గాంధీ తండా గ్రామాలలో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ సమావేశనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %డ% టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి -ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, కాకిశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్యలి ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,రాజు నాయక్ ఐఎన్టియుసి అధ్యక్షులు నడికుడ శివ, లాజర్,పోరండ్ల పాండు, చేపంగి ప్రవీణ్,రాజు, మల్లేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ వన్ లో పోషక వక్షం కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడీలు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ :



కాకతీయ కాలనీ అంగన్వాడి సెంటర్ వన్ లో అంగన్వాడి కేంద్రం పరిధిలో పోషన్ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించడం జరిగింది ప్రతినెల పిల్లల యొక్క బరువులు తీయించాలని పిల్లలకి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారము గురించి తెలియజేయునైనది తల్లుల్లో రక్తహీనత లేకుండా ఉండుటకు తీసుకోవలసిన ఆహారం మరియు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యక్తిగత పరిశుభ్రతలను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ, ఆశా సరస్వతి అంగన్వాడీ టీచర్లు విక్టోరియ రాణి మరియు ఆయా తిరుపతమ్మ గర్భిణీలు మహిళలు పాల్గొన్నారు

# జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి తో కలిసి

ఎమ్మెల్యే గాంధీ అధికారులతో సమీక్ష సమావేశం శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :




శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. అందుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని అన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృదిని చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని , అభివృద్దే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికెడి ప్రసాద్, ఈఈ ఇంద్ర బాయి ,డీఈలు దుర్గ ప్రసాద్, విశాలాక్షి, శ్రీదేవి, ఏఈ లు జగదీష్, ప్రశాంత్, రషీద్, ప్రతాప్, సంతోష్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిది ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ మరియు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వర్రావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ప్రభుత్వ పథకాలు, విద్యా ఉపాధి, సామాజిక న్యాయం....

గావ్ చలో బస్తీ చలో ముఖ్య ఉద్దేశం- రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి శ్రీనివాస్ రెడ్డి
శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :



భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, బంజారా బస్తి, రాజీవ్ నగర్ కాలనీలలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, డివిజన్ ఇంచార్జిలు నరసింహ చారి,అజిత్ సేనాపతి, ఆంజనేయులు సాగర్, అరవింద్, పద్మ గార్లతో గావ్ చలో -బస్తి చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అంజయ్య నగర్ లో ఉన్నటువంటి స్మశాన వాటికను సందర్శించి ఈ స్మశాన వాటిక ఎందుకు అభివృద్ధికి నోచుకుంట లేదో స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులే సమాధానం చెప్పాలని కోరారు. చెత్తాచెదారం, డ్రైనేజీ దుర్వాసనతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ వెంటనే స్థానిక జోనల్ కమిషనర్ గారు తగు చర్య తీసుకోవాలని కోరారు, అనంతరం కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటిపై జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని దేవాలయాల శుద్ధి, అంగన్వాడి సెంటర్ల సందర్శించి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు అనునిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన విధివిధానాలను ,కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ స్థానిక సమస్యలపై అనునిత్యం పోరాటం కొనసాగిస్తావని ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్ రెడ్డి, రవి నాయక్ మన్యంకొండ సాగర్, జేందర్,సంతోష్,అశోక్,చందు,ఆత్మారాం, ఓం ప్రకాష్, బన్సీలాల్, కిషన్ జి ,రేఖ , సరోజా రెడ్డి, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ మల్లీశ్వరి హత్యకు కారకులైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలి

మల్లేశ్వరి కుటుంబాన్ని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ఎంపీ పరామర్శించాలి.
కెవిపియస్.. ఎం ఆర్ పి ఎస్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:17




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం బొక్క మంతల పహాడ్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో ఆత్మ హత్య చేసుకున్నటువంటి ధర్మారపు మల్లీశ్వరి కుటుంబాన్ని కెవిపిఎస్ , ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మల్లీశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడేపు నాగర్జున మాదిగ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి కుక్కల జానారెడ్డి అనే వ్యక్తి ధర్మారపు మల్లీశ్వరి అనే దళిత మహిళను ప్రేమిస్తున్నానని చెప్పి పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా వాడుకుని నిన్ను పెళ్లి చేసుకోవాలంటే నువ్వు ఒక దళిత మహిళవు కాబట్టి మా ఇంట్లో వారు నిన్ను పెళ్లి చేసుకోవద్దని ఒత్తిడి చేయడంతో కుక్కల జానారెడ్డి గత మూడు నెలల క్రితం వేరే అమ్మాయితో వివాహం జరిగిందని తెలుసుకున్న దళిత మహిళ మల్లీశ్వరి గ్రామ పెద్దలకు విషయం చెప్పడంతో ఆ పెద్దమనుషులు నువ్వు ఒక కులం తక్కువ దానివి అని అతడు ఇంతకుముందే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని ఇక నువ్వు జానారెడ్డిని వదిలివేయాలని ఫోన్లు చేసి బెదిరించడంతో ఎటు దిక్కుతోచని పరిస్థితులలో ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఆత్మహత్యకు కారకులైనటువంటి మల్లీశ్వరి సూసైడ్ నోట్లో సూచించినటువంటి పేర్లను ,ఫోన్లు చేసి ఆత్మహత్యకు ప్రేరేపితమైనటువంటి కారకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు మర్డర్ కేసులను తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు ప్రేరేపితమైనటువంటి కారకులను సరూర్ నగర్ ఎసిపి సిఐ వారిని అరెస్టు చేయకుండా పోలీసులు సైతం నిర్లక్ష్యం వహిస్తూ కేసును నీరుగార్చే కుట్ర చేస్తున్నారని దళిత మహిళ మల్లీశ్వరి కి న్యాయం జరగకుంటే ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ,మానవ హక్కుల కమిషన్ ను , లోకాయుక్త కమిషన్ ను , మహిళా కమిషన్ ను , రాష్ట్ర డిజిపిని కలుస్తామని హెచ్చరించారు. మల్లీశ్వరి కుటుంబానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా మూడు ఎకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం , ఇంటి స్థలం మరియు ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ , మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చాలని డిమాండ్ చేశారు. మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని దళిత సామాజిక సంఘాలు , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , బొజ్జ పుల్లయ్య మాదిగ , కోమళ్ళ గురువయ్య , అవిరేండ్ల సైదులు , మడుపు వెంకటేశ్వర్లు , కొయ్యల ఆర్య , మేకల శంకర్ , కొండేటి యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్


శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :



పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని మరియు వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు దేవదాస్, అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి 1,500 కోట్ల పైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు. అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటాం. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. పేద కుటుంబంలో ఉండి పరిస్థుతులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిననాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతల మయంగా పెద్ద చెరువు కట్ట రోడ్డు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని చెరువు కట్ట పైన రోడ్డు చాలా గుంతల మయంగా మారింది.. దాదాపుగా ఐదు నుంచి పది సంవత్సరాలుగా రోడ్డు దుస్థితి ఇలానే ఉంది. ఈ రోడ్డు దాదాపుగా 5 నుంచి 10 గ్రామాలకు అనుసంధానంగా ఉండే రోడ్డు అనునిత్యం ప్రజల రాకపోకలు ఉంటాయి.. రాత్రి సమయంలో ఏదైనా అత్యవసరం నుండి వాహనం పై వెళ్లిన ప్రమాదాలు జరిగిన సంఘటన చాలా ఉన్నాయి... రోడ్డు పూర్తిగా ధ్వంసమై మట్టి పేరుకుపోయి వాహనాలు వెళుతూ ఉంటే వెనుక వచ్చే వాహనదారులు చాలా ఇబ్బంది పడి గాయాలైన సంఘటన చాలా జరిగాయి. మండల కేంద్రంలోని పరిస్థితి ఇలా ఉంటే గ్రామాలలో ఇలా ఉండాలి అని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వాలు మారిన ఎవరూ పట్టించుకోలేనీ దుస్థితి శివంపేట చెరువు కట్ట పరిస్థితి వచ్చే వర్షాకాలంలో వర్షాలకు పరిస్థితి ఇంకా తీవ్రంగా మారి చాలా ప్రమాదాలు ఈ అవకాశం ఉంది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలన ప్రభుత్వం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం...

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి...
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల పట్టణ 2 3 4 16వ వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ విచ్చేశారు ఈసందర్భంగా విచ్చేసిన నాయకులు కార్యకర్తలతో గంగాధర్ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై భారతీయులమైన మేము మా రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని మాకు సర్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్థుల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని కల్పించడానికి కుల మత ప్రాంత వర్ణ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగం కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సమాజంలో అశాంతిని నెలకొల్పుతున్నాయి విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనుషులంతా ఒక్కటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మన గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి వార్డులో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి నయీమ్ సోగ్రాభి వార్డ్ ఇంచార్జిలు బలిజ రాజారెడ్డి పసుల క్రిష్ణ ప్రసాద్ తెడ్డు విజయ్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ముజబిత్ వసిద్ అన్నం అనిల్ ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు జిందమ్ లక్ష్మీనారాయణ బద్ది మురళి పేట భాస్కర్ నాజుముద్దీన్ ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్తా చిట్యాల లక్ష్మీనారాయణ మ్యాదరి లక్ష్మణ్ కట్కమ్ దివాకర్ షహీద్ మొహ్మద్ షేక్ చిట్యాల అశోక్ సయ్యద్ అజర్ యూట్యూబ్ రాజు కండ్లె నరేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి చేయూత మాజీ సర్పంచ్

మాజీ సర్పంచ్ వర్త్య రాములు నాయక్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పడమటి తండా.. గ్రామంలో నేడు అనగా 17- ఏప్రిల్ 2025 గురువారం రోజున పడమటి తండా కి చెందిన... కేతవత్ బాల్య నాయక్ 63 సంవత్సరాలు... తండ్రి లచ్చ నాయక్, స్వర్గస్తులయ్యారు... కుటుంబానికి అండగా... ఉమ్మడి పెద్దపులినాగారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వర్తే రాములు నాయక్, పదివేల రూపాయల నగదును. కేతవత్ బాల్య నాయక్ కుటుంబానికి అందజేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో... తండవాసులు పెద్దలు పాల్గొన్నారు



# ఘనంగా జయ స్కూల్ లో కిడ్స్ కన్వకేషన్

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్17) సూర్యాపేట:

జిల్లా కేంద్రం లోని శ్రీ శ్రీ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు జయ కిండర్ గార్టెన్ కన్వకేషన్ ప్రోగ్రామ్ 2025 ను , ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు వచ్చే విద్యాసంవత్సరంలో జయ స్కూల్ యాజమాన్యం పర్యవేక్షణలో పాఠశాల నిర్వహణ జరుగుతుందని, అత్యుత్తమైన జయ స్కూల్ సిలబస్ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అందిస్తామని అన్నారు. చిన్నారి విద్యార్థులకు ఆటపాటలతో ఆధునిక సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి విద్యను అందజేస్తామని తెలిపారు. జయ యాజమాన్యంలో నడిచే ఈ విద్యాసంస్థలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతి ల చేతులమీదుగా విద్యార్థులకు కిండర్ గార్టెన్ కన్వకేషన్ సర్టిఫికేట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మోహన్ రావు పేట్ లో జై బాపు.. జైబీమ్..జై సంవిధాన్ కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మండలం మోహన్ రావు పెట్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాల తో పాదయాత్ర నిర్వహించిన టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు భారత రాజ్యాంగం ని పరిరక్షించాలని,అంబేద్కర్ ఆశయాలను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య, సరికేల్ల నరేష్, కిషన్ రావు, జాగర్ల మహేష్, సంద మహేష్, జాగర్ల రెడ్డి, శనిగరపు రాజయ్య, ఆది ఎర్రమల్లయ్య,లింగంపల్లి నరేష్, జాగర్ల నరేష్, శనిగరపు రాజేష్, నల్ల శ్రవణ్, జనార్దన్,పల్లపు అశోక్, తొట్ల మహేష్, అదీబ్,గిరి, మల్లేష్, ఆకాష్, రాజేందర్, శేఖర్, మరియు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహానికి ఏర్పాట్లు అడ్డుకున్నఐసిడిఎస్ అధికారులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 17 :

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ఓ తాండకు చెందిన గిరిజన మైనర్ బాలిక(15)కు బాల్య వివాహం చేసేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. కాగా విషయం తెలియడంతో గురువారం నర్సాపూర్ సిడిపిఓ హేమ భార్గవి మేడం, శివంపేట మండల సూపర్వైజర్ సంతోష తండాకి వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనార్థాలను వివరించారు. బాల్య వివాహాలు చేయొద్దని కౌన్సిలింగ్ ఇచ్చి వివాహాన్ని అడ్డుకోవడం జరిగింది.

# పోషకాహారం పై తల్లులకు అవగాహన


ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



పోషణ పక్షంలో భాగంగా చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామంలో సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో పోషక హారం పైన తల్లులకు అవగాహన కల్పించారు తల్లులు ఏ డబ్ల్యూ టి ఎస్ వంటకాలు వండుకొని వచ్చారు అవి ఏ విధంగా ఉండాలి వాటిలో ఉన్న పోషక విలువలు గూర్చి అవగాహన కల్పించడం జరిగింది గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పోషకాహారం గురించి ఏఎన్సి గూర్చి ప్రీ స్కూల్ గురించి ప్రీస్కూల్లో జరిగే కార్యక్రమాలు గూర్చి సూపర్వైజర్ సువర్ణ అవగాహన కల్పించారు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇందులో తల్లులు ప్రేమ లత అశ్విని పద్మ రమ్య మొదలగు వారు ఎడబ్ల్యూటిఎస్ సెక్టార్ టీచర్స్ అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మంగమ్మ సులోచన జ్యోతి జంగమ్మ విజయలక్ష్మి అనురాధ హంస ధనమ్మ అమృత రాములమ్మ సరస్వతి అమృత నీరజ పారిజాత సోని జయ స్వప్న శైలజ ప్రమీల మాధవి మంజుల విజయలక్ష్మి అలివేలు మమత మంజుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# బయో మైనింగ్ మరియు డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను పరిశీలించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల





కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్ లో గల డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ మరియు డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎ. మారుతి ప్రసాద్ పరిశీలించి, బయో మైనింగ్ జరుగు తున్న విధానాన్ని తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు తెలిపారు. బయోమైనింగ్ ద్వారా డంపింగ్ యార్డ్ లోని చెత్తను ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.మారుతి ప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ మరియు బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# గండూరి ట్రస్ట్ , శ్రీధరీయం ఆయుర్వేదనేత్రక్లినిక్ ఆధ్వర్యంలో

ఉచిత కంటి, జనరల్ వైద్య - ఆరోగ్య చికిత్స శిబిరం జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 17) సూర్యాపేట:

గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 20 వ తేది ఆదివారం విద్యానగర్ 45 వ వార్డు లోని గండూరి జానకమ్మ - రామస్వామి వాటర్ ప్లాంట్ నందు,శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర నిలయం, పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య, ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించబడునని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు . గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం నేడు అనేక ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందిస్తుందని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా వైద్య పరిక్షలు ఉచితంగా అందిస్తారని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. కృష్ణ దాసు, బ్రాంచ్ ఇంచార్జ్ పవన్ కుమార్, మీలా వంశి, ముద్ద బిక్షపతి యాదవ్, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.



# జిల్లా న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు.

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి ) రాజు యాదవ్

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, ఎసిబి జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో ముగ్గురు న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలు తున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఎంతో గుర్తింపు ఉందని, ఇక్కడ వృత్తిపరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తనకు సహకరించిన విధంగానే ఇతర న్యాయమూర్తులకు కూడా కేసుల పరిష్కారాలలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆమె న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ,కుసుంబ కృష్ణ రావు సిహెచ్ రమేశ్ లు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ నీరజ, శ్రీలేఖ,వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఆరెల్లి రాములు,కుమార్, గౌరు రాజిరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు చందా రమేష్ సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్,కోశాధికారి ముద్దసాని సంపత్,మ హిళా ప్రతినిధి రజిని ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఖబర్దార్ నన్నపునేని.... నోరు అదుపులో పెట్టుకో

-మంత్రి కొండా సురేఖను విమర్శించే స్థాయి నీది కాదు
మంత్రి కొండా సురేఖను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం
వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

నన్నపునేని నరేందర్ నోరు అదుపులో పెట్టుకో...ఖబర్దార్ అంటూ వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ హెచ్చరించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలకోట్ల యాకూబ్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జిగా,కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు రథసారథిగా,కాంగ్రెస్ పార్టీకి ఆణిముత్యంలా వెలుగొందుతున్న,తెలంగాణ రాష్ట్ర మంత్రిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా కొండా సురేఖను విమర్శించే స్థాయి నన్నపునేని నరేందర్ కు లేదని నన్నపునేని నరేందర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.నన్నపునేని నరేందర్ స్థాయి కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అన్న విషయం గ్రహించాలని ఎద్దేవా చేశారు.ఫామ్ హౌస్ అధినేత కేసీఆర్ కు బానిసలాగా ఉంటూ ఎదిగిన నన్నపునేని నరేందర్.రాష్ట్ర మంత్రి కొండా సురేఖను విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని,కొండా అభిమానిగా నాకు ప్రజలకు కోపం వస్తే మానవ బాంబు అయి పేలుస్తాం.మంత్రిగా ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ చేసిన అనుభవం అంత కాదు నీ రాజకీయ జీవితం అనేది గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదని లేదంటే మరోసారి కొండా సురేఖని విమర్శిస్తే జిల్లా ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని కలకోట్ల యాకుబ్ అన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :

ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు,నాయకులు భారీగా తరలి రావాలని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో ఆయన సన్నాహకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య అజెండా రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్త ముందుకు రావాలని, 25 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ గొప్ప తనాన్ని అందరికి తెలియజేయాలాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ ఏరియా మెంబర్లు, గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అభిమానుల కేరింతలతో

# ఓదెల 2 సినిమా విడుదల

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల 2 విడుదల అయిన సందర్భంగా గురువారం ఉదయం మల్లికార్జున స్వామి దేవస్థానం లో సినిమా విజయవంతం కావాలని పూజలు నిర్వహించి , అనంతరం దర్శకుడు సంపత్ నంది అమ్మానాన్న కుటుంబ సభ్యుల తో కలసి సినిమా తిలకించారు, అనంతరం సంపత్ మిత్ర బృందం, పెద్దపల్లి శ్రీనివాస థియేటర్ ఆవరణంలో కేక్ కట్ చేసి బాణసంచా తేల్చి సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో అల్లం సతీష్, గడిగో ప్పల సంతోష్, దాసరి కోటి,కనకిరెడ్డి సతీష్, బోయ సంతోష్, బీరం రవి, మహమ్మద్ అజ్జు, తదితరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ ఆన్" బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 17 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాయదుర్గం లో తౌఫిక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "గేమ్ ఆన్" బాక్స్ క్రికెట్ ను గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.చక్కటి శారీరక సామర్థ్యం పెంపునకు క్రికెట్ దోహదపడుతుందన్నారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి కాసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేశారు .నేటి యువతరానికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులో లేకపోవటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ, సుమన్,రంగస్వామి, దుర్గ రామ్, ప్రవీణ్, క్రాంతి, యాదయ్య,నరేష్, దశరథ్, రజినీకాంత్, నరేందర్, సుధీర్, సలావుద్దీన్,ఈవెంట్ ఆర్గనైజర్ అర్జున్,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఘటనపై విచారణ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాల లో ఏడవ తరగతి చదువుతున్న పెనుబల్లి నాగలక్ష్మి అనే విద్యార్థిని.. హాస్టల్ ప్రధానోపాధ్యాయునిపై వాట్సాప్ వీడియో లో వాట్సాప్ చేసిన ఆరోపణలపై దుమ్ముగూడెం మండల తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్, దుమ్ముగూడెం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొడ్డు.అశోక్ గురువారం రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాల వార్డెన్, ప్రధానోపాధ్యాయున్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఆ అమ్మాయి మాట్లాడిన విషయం వారికి తెలియదని, సదరు విద్యార్థి వసతిగృహానికి సంబంధించిన సమస్యలపై కూడా ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదని అధికారులకు తెలిపారు. అనంతరం తాసిల్దార్, సిఐ... విద్యార్థి స్వగ్రామమైన నారాయణరావుపేట గ్రామానికి వెళ్లి విద్యార్థిని వద్ద వివరాలు తెలుసుకొని, విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకపై ఎటువంటి సమస్యలు వచ్చిన వ్రాతపూర్వకంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని విద్యార్థినికి తెలిపారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం విచారణ చేపట్టి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్, సీఐ తెలిపారు.




# శ్రీ కేదరేశ్వర స్వామి

# ఆర్చి దాత కు ధన్యవాదాలు

( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి ఉప్పరగోని లింగస్వామి): మునుగోడు మండలంలోని కోతులారం గ్రామంలో శ్రీ కేదరేశ్వర స్వామి ఆర్చి దాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అనిత గారికి వారి కుటుంబానికి కోతులారం గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ జాజుల సత్యనారాయణ. నరసింహ గౌడ్. పర్సగోని నితిన్. గుండు రవి గౌడ్. గుండు చిన్న కృష్ణయ్య. కర్నాటి అంజయ్య గౌడ్. జాజుల భాస్కర్ గౌడ్. జాజుల మల్లేష్ గౌడ్. వట్టి కోటి వెంకటేష్. కందుల అనిల్ గౌడ్ తదితరులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది